క్లుప్తంగా

రోడ్డు ప్రమాదాలపై జిల్లా ఎస్పీ ఆరా



రంగంపేట పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌తో చర్చిస్తున్న ఎస్పీ జగదీష్

రంగంపేట: స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) పి.జగదీష్ శనివారం పరిశీలించారు. రంగంపేట పరిధిలో శాంతి భద్రతలు, ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను గురించి అనపర్తి సీఐ వి.శ్రీనివాస్‌ని, రంగంపేట ఎస్‌ఐ పి.విజయ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై చర్చించి పలు సూచనలు చేశారు. అంతకు ముందు స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై ఆరా తీశారు.

యూనిఫామ్స్ పంపిణీ



ఎస్సైకు యూనిఫాం అందజేస్తున్న మండ రాజారెడ్డి

పెదపూడి: సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ మెంటర్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి తెలిపారు. పెదపూడిలో పోలీసు స్టేషన్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఎస్సై పి.వాసు, సిబ్బందికి లయన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన పోలీసు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర చాలా కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ బాధ్యతలో భాగంగా పోలీసులకు సహకరించాలన్నారు. అనంతరం 32 మందికి ఈ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సబ్బెళ్ల మోహన్‌రెడ్డి, పప్పు రామకృష్ణారెడ్డి, రాయుడు వీర రాఘవులు, ఛత్రపతి శివాజీ, డీవీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు బిక్కవోలులో గడప గడపకూ..

బిక్కవోలు: బిక్కవోలు గ్రామంలోని తొటపేట, ఆర్ఎస్‌పేట ఏరియాలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి శనివారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

మృతుని కుటుంబానికి సాయం



మృతుని కుటుంబానికి సాయం అందజేస్తున్న సీతానగరం మండల ప్రజాప్రతినిధులు

రాజానగరం: రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడులో ఇటీవల స్కూల్ బస్సు ఢీకొని సీతానగరం మండలం సింగవరానికి చెందిన బర్ల వెంకన్న మృతి చెందగా ఆ కుటుంబానికి స్కూల్ యాజమాన్యం రూ.5 లక్షల పరిహారం అందజేసింది. అలాగే రూరల్ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఉప్పులూరి సత్యనారాయణ మరో రూ. లక్ష సాయం చేశారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జెడ్పీటీసీ సభ్యుడు చల్లమల్ల సుజీరాజ్‌ల చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందజేశారు. మృతునికి రావాల్సిన బీమా సొమ్ము కూడా సత్వరమే అందే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాడేపల్లి వెంకట్రావు, సీతానగరం మండల వైఎస్సార్ సీపీ కోకన్వీనర్ కరుటూరి హరిబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి రాజు, జిల్లా కార్యదర్శి అంబటి రమణ పాల్గొన్నారు.



పందలపాకలో వైద్య సేవలను పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రొంగల పద్మావతి



వృద్ధురాలికి కంటి పరీక్షలు చేస్తున్న వైద్యురాలు, పక్కన చినబాబు, విజయభాస్కర్ తదితరులు



వడిశలేరు వైద్య శిబిరంలో వైద్య సేవలందిస్తున్న వైద్యులు

ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

బిక్కవోలు: వైద్య రంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని జెడ్పీటీసీ రొంగల పద్మావతి అన్నారు. శనివారం పందలపాక సచివాలయం-1 వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ మూరుమూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఇంటిని కుటుంబాన్ని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోని సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్ రెడ్డి, కొమరిపాలెం ఉపసర్పంచి కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ పడాల వీరాఘవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, శ్రీవల్లిదేవసేన ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధికార ప్రతినిధి గండివాసు, కొంకుదురు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ యాసలపు శ్రీను, సచివాలయం కన్వీనర్ కర్రి సతీష్, తహసీల్దార్ పోసిబాబు, ఈవోపీఆర్డీ బి.భవాని, వైద్యులు జి.వి జయలక్ష్మి, దుర్గాదేవి, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏపీత్రయం గ్రామంలో

పెదపూడి: ఏపీత్రయం గ్రామంలో శనివారం సర్పంచ్ అడబాల అనురాధ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచుల సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షుడు కొటికలపూడి చినబాబు, ఎంపీడీఓ పి.విజయభాస్కర్ పర్యవేక్షించారు. శిబిరంలో జనరల్ వైద్య నిపుణులు శిరీష, ప్రత్యుష, బి.సురేఖ, 371 మందికి, ప్రసూతి వైద్యులు లక్ష్మి ప్రవీణ 113, కంటి వైద్యులు రజిత 108, చంటిపిల్లల వైద్యులు రాముడు 117 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుండా ఈశ్వరరావు, వైస్ ఎంపీపీ కరెడ్ల వెంకన్నబాబు, ఎంపీటీసీ సభ్యురాలు పెండెం జ్ఞాన ప్రసూన, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ గంగుమళ్ల సుబ్రహ్మణ్యం, వీఆర్వో గొల్లపల్లి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.



కోటి గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరానికి హాజరైన ప్రజాప్రతినిధులు, వైద్యులు

మధురపూడి: కోటి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. మొత్తం 450 మంది రోగులకు వైద్య సేవలందించారు. డాక్టర్లు పుణ్యశాంతి, ప్రజ్ఞ, మౌనికలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కోరుకొండ తహసీల్దార్ పాపారావు, సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, ఎంపీటీసీ సభ్యుడు గట్టి ప్రసాద్, ఉప సర్పంచ్ పిల్లా వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం

రంగంపేట: ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. వడిశలేరు గ్రామంలో సర్పంచ్ కొల్లాటి శ్యామలావతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో రాజమహేంద్రవరం నుంచి డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ రామరత్నం, డాక్టర్ షమ్మీకుమార్, డాక్టర్ గంగాధర్, డాక్టర్ ఇందిరా తదితరులు 562 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ జి. రామ్‌భాస్కర్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయేల్, సొసైటీ ఛైర్మన్ పోతుల బులివీర్రాజు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయం

ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

గోకవరం: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని తంటికొండలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజల వద్దకే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, సర్పంచ్ బద్దిరెడ్డి సత్యనారాయణమ్మ, దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు (రెడ్డి), సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, నాయకులు సుంకర వీరబాబు, బద్దిరెడ్డి అప్పన్నదొర, పెద్దాడ వెంకన్నదొర, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై సెమినార్

రాజానగరం: గైట్ డిగ్రీ కళాశాలలో కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బ్యాంకింగ్ సేవలపై శనివారం సెమినార్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్యాంక్ ఆఫ్ బరోడా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం, మార్కెటింగ్ మేనేజర్ రాణాప్రతాప్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలు, అందుతున్న సేవలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వల్లీమాధవి మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలు దేశాభివృద్ధికి తోడ్పతున్నాయన్నారు. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానంతో బ్యాంకింగ్ సేవల్లో వచ్చిన మార్పులు, జాతీయ బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలను తెలియజేశారు. బ్యాంకు అధికారులు సుభాష్, సంతోష్, అధ్యాపకులు సీహెచ్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- బిక్కవోలులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం

బిక్కవోలు: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం బిక్కవోలు గ్రామంలోని ఐదువ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లగా సీఎం జగన్ పాలన పథకాల ఊసేలేదని, జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందేవని గుర్తుచేశారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లలో అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అములు జరుగుతున్న సంక్షేమ పథకాలన్నీ మళ్లీ ఎప్పిటిలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని, సీఎం వైఎస్ జగన్‌ను ప్రజలంతా ఆశ్వీరించాలని కోరారు. కార్యక్రమంలోని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగావీర వెంకట సుబ్బారెడ్డి, సర్పంచి సరెళ్ల సుమలత,వైఎస్సార్ సీపీ వర్గం ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజి, జేఎస్‌సీ మండల కన్వీనర్ బోడ్డు ముత్యాలరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, నాయకులు గువ్వల సత్తి రెడ్డి, యామసాని రవి,పంచాయతీ కార్యదర్శి కర్రి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బిక్కవోలులో పథకాలపై వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగిపై దాడి

రాజానగరం: రాజానగరంలో శనివారం తెల్లవారుజామున మెయిన్ రోడ్డుపై ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగిపై బ్లేడ్ బ్యాచ్ దాడి చేసింది. బాధితుడి వివరాల ప్రకారం .. స్థానిక నూకాలమ్మ గుడికి సమీపంలో ఫ్లిప్‌కార్ట్ స్టోర్‌కు శనివారం అర్ధరాత్రి దాటిన తరువాత లారీలో వచ్చిన పార్శిల్స్‌ను అప్‌లోడ్ చేసి, భద్రపరచి, బైకుపై ఇంటికి వెళ్తున్న యాళ్ల బాబి అనే ఫ్లిప్‌కార్టు ఉద్యోగిపై ఈ దాడి జరిగింది. ముఖాలకు మాస్కులు ధరించిన ఇద్దరు రావులచెరువు గట్టు వద్ద శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో దారికాచి, బాబిపై బ్లేడులతో దాడికి దిగారు. దీంతో అతను ప్రాణభయంతో బైకును రోడ్డుపైనే వదిలి, ముత్యాలమ్మ గుడి వైపు పరుగులు తీసినా, ఆ దుండగులు వదలలేదు. దొరికినచోట బ్లేడులతో అతనిని తీవ్రంగా గాయపరిచారు. ఇంతలో అతని అరుపులకు ముత్యాలమ్మ గుడి పరిసరాల్లో నివాసముంటున్న వారు బయటకు రావడంతో దుంగడులు పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకుంటున్నాడు. కాగా ఈ ఘటనను ఖండిస్తూ స్థానిక పోలీసులు శనివారం ఉదయం ఓ ప్రకటన విడుదల చేశారు. దాడి జరిగిన మాట వాస్తవమేనని, అయితే ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగికి, నిందితులకు వ్యక్తిగత కక్షలు ఉండడమే దాడికి ప్రధాన కారణమన్నారు. అయినప్పటికీ దర్యాప్తు చేసి, వాస్తవాలు బయటకు తీస్తామని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.



గాయాలను పోలీసులకు చూపిస్తున్న బాధితుడు బాబి

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

మధురపూడి: రఘుదేవపురంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శనివారం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. స్థానిక వెంకట మోహన ట్రేడర్స్ షాపులో నిర్వహించిన తనిఖీల సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడం, రైతులకు బిల్లులు జారీ చేయకపోవడం, గ్రౌండ్ స్టాక్‌కు, బుక్ స్టాక్ మధ్య వ్యత్యాసాలు ఉన్నట్టు గుర్తించారు. దీంతో షాపులోని రూ.6,32,625 విలువైన 26,150 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. రూ.1,445 విలువైన నిషేధిత పురుగు మందు 2 లీటర్లు నిల్వ చేసిందుకు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ మాట్లాడుతూ షాపు యాజమాన్యంపై 6ఏ కేసు నమోదు చేశామన్నారు.

బాలవరం వీఆర్‌ఏ మృతి

రంగంపేట: బాలవరం వీఆర్‌ఏ పెదపాటి అప్పయ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి మండలంలోని వీఆర్‌ఓలు, వీఆర్‌ఏలు సంతాపం తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.

మహిళ అరెస్టు

రంగంపేట: సారా కేసులో మహిళను అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ సీఐ జి.వెంకటలక్ష్మి తెలిపారు. వడిశలేరులో వరుకూటి సుబ్బలక్ష్మి 10 లీటర్ల సారా కలిగిఉండడంతో అదుపులోకి తీసుకుని, విచారించామన్నారు. తనకు నూకపల్లి మునలయ్య సారా సరఫరా చేసినట్టు తెలపడంతో మునలయ్యపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా కోటపాడు గ్రామానికి చెందిన కాళ్ళ రామకృష్ణపై రెండు సారా కేసులు ఉండడంతో 110 సీఆర్‌పీసీ బైండవర్ కారణంగా అతనితో రూ.20 వేలు చలానా కట్టించినట్టు తెలిపారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

సీతానగరం: రోడ్డు ప్రమాదంలో రఘుదేవపురం పంచాయతీ కార్యదర్శి సాయి తీవ్ర గాయాల పాలయ్యాయి. శనివారం రాత్రి రాజమహేంద్రవరం నుంచి బైక్‌పై వస్తుండగా మునికూడలి వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. తలకు తీవ్ర గాయమవ్వగా 108లో రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

పంచాయతీ ఆదాయం పెంచేందుకు కృషి చేయండి

పెదపూడి: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో వర్మీ కంపోస్టు ఎరువులను తయారు చేసి ఆ గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయం చేకూర్చడానికి అధికారులు, సర్పంచులు కృషి చేయాలని ఈఓపీఆర్డీ ఎం.సత్యనారాయణరెడ్డి తెలిపారు. దోమాడ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో 40 మంది రైతులకు వర్మీకంపోస్టు ఎరువును శనివారం విక్రయించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో వర్మీకంపోస్టు ఎరువును తయారు చేసుకోవాలన్నారు. దానిని రైతులకు సాధరణ ధరలకు విక్రయించాలన్నారు. రైతులు సేంద్రియ, ప్రకృతి వ్యవసాయానికి ఎరువును వినియోగిస్తుంటారన్నారు. ఈ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకువచ్చి మరింత ఆదాయం పెంచుకోడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మీనవల్లి శారదదేవి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణారెడ్డి, బి.ప్రసన్న ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువును పంపిణీ చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్ల పంపిణీ

బిక్కవోలు: పందలపాక గ్రామంలోని ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాలకు కిట్ల పంపిణీ చేశారు. శనివారం ఐటీసీ ఆధ్వర్యంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి చిన్నాలకు ఆట వస్తువులను అందించారు. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ వి.సందీప్ మాట్లాడుతూ అంగన్‌వాడీ చిన్నారులు ఎక్కువగా ప్లాసిక్ వస్తువులతో ఆడుకుంటున్నారు. దీనిని తగ్గించడానికి ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా చెక్కతో కూడిన ఆట వస్తువులను అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 80 కేంద్రాలను ఈ ఆట వస్తువులను అందించామన్నారు. దీనిలో భాగంగా పందలపాక గ్రామంలోని ఎనిమిది కేంద్రాలకు కిట్లు ఇచ్చామన్నారు. ఈ కిట్ ఐసీడీఎస్ అధికారులు, నాయకులు సమక్షంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించారు. కార్యక్రమంలోనిజిల్లా మహిళ సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ రొంగల పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు సత్తి హరిప్రసాద్‌రెడ్డి,సొసైటీడైరక్టర్ పడాల వీరాఘవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిలపర్తి సత్యనారాయణ, రంగంపేట ఐసీడీఎస్ సీడీపీవో జెస్సీ ఫ్లోరెన్స్ ఐటీఎస్ సిబ్బంది నాగవేణి, సంతోషి, సునీత, అంగన్‌వాడీ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



పందలపాకలోని చిన్నారుల స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రంగంపేట: మండల కేంద్రమైన రంగంపేట, వడిశలేరు, జి.దొంతమూరులోని విద్యుత్తు సబ్‌స్టేషన్లలో వార్షిక మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ దాట్ల శ్రీధర్ వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, కోటపాడు, వెంకటాపురం, దొడ్డిగుంట, సుభద్రంపేట, వడిశలేరు, ఎస్టీరాజాపురం, ముకుందవరం, జి.దొంతమూరు, బాలవరం, వీరంపాలెం గ్రామాలకు, వ్యవసాయ బోర్లకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

వైద్య సేవలపై ఆరోపణలు సిగ్గుచేటు

- టీడీపీ నేతలపై మండిపడిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- గోకవరం ప్రభుత్వాస్పత్రిలో మీడియా సమావేశం

గోకవరం: రాష్ట్రంలోనే మెరుగైన వైద్య సేవలందిస్తున్న గోకవరం ప్రభుత్వాస్పత్రిపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సొమ్ములు దుర్వినియోగం చేస్తున్నారంటూ శుక్రవారం టీడీపీ నాయకులు ధర్నా చేయడంపై వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకుడు మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి తదితరులు శనివారం గోకవరం ప్రభుత్వాస్పత్రిలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రిలో ఇంజక్షన్, సిలైన్‌కు డబ్బులు తీసుకుంటున్నారని టీడీపీ నాయకులు అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం తగదన్నారు. గోకవరం ప్రభుత్వాస్పత్రి ప్రసూతి వైద్య సేవల్లో ప్రథమ స్థానంలో, ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు చేయడంలో మూడో స్థానంలో ఉందన్నారు. అటువంటి ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. ఆస్పత్రికి వచ్చిన వారందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలందిస్తున్నారన్నారు. ఆస్పత్రిపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలను రెండు రోజుల్లో నిరూపించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చిన రోగికి రూ.8 వేల వైద్యం చేశారన్నారు. దీనికి సంబంధించి ఆరోగ్యశ్రీ ఖర్చు రోగి సెల్‌ఫోన్‌కు మెసేజ్ ద్వారా వచ్చిందన్నారు. ప్రజలు ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, పెనుగొండ సత్యానందం, బిజ్జిరాజు, మందపాటి సతీష్, మచ్చా మోహన్, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.